


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 27 | ఆదివారం 16 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 27 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 SUNDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్ స్పందన



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

**లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు**

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి..

## రేవంత్ రెడ్డిపై ఆర్.కృష్ణయ్య ఆగ్రహం

అమరావతి:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు.ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు.మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు



.....రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు.బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు: షర్మిల

అమరావతి: "లక్షల్లో అప్పులు... రోజుకో ఆత్మహత్య... రైతుల బలవన్మరణాల్లో మూడో స్థానం... ఇదీ మన రాష్ట్రంలో రైతుల దీనస్థితి" అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడంలేదని విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్నపూర్ణగా పేరొందిందని... పంట దిగుబడుల్లో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన రైతులు ప్రస్తుతం గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారని షర్మిల విచారం వ్యక్తం చేశారు. "గత పదేళ్లుగా రైతులకు ప్రభుత్వాలు మాయమాటలు చెబుతూనే ఉన్నాయి. చంద్రబాబు మొదటి ఐదేళ్లు ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని మాట తప్పారు. ఆ తర్వాత జగన్ ఏడాదికి రూ.3 వేల



కోట్లతో నిధి అని మోసం చేశారు. ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు. ధరల స్థిరీకరణ పేరుతో రాజకీయాలు చేశారే తప్ప... రైతుకు రూపాయి ఇచ్చింది లేదు. రాష్ట్రంలో వరి ధాన్యానికి బస్తాకు రూ.1,400 మించి ధర పలకడం లేదు... పత్తి ధర రూ.12 వేల నుంచి రూ.6 వేలకు పడిపోయింది. మిర్చి రూ.23 వేలు అందాల్సిన చోట రూ.11 వేల కంటే ఎక్కువ ధర అందడంలేదు. కంది రూ.10 వేల నుంచి రూ.7 వేలకు పడిపోయింది. రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని తక్షణమే ఏర్పాటు చేయండి... గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి. అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తామని చెప్పిన రూ.20 వేల సాయాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

## హామీల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు: సోము వీర్రాజు



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ పై ఏపీ బీజేపీ నేత సోము వీర్రాజు విమర్శనాస్త్రాలు సంధించారు. హామీల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేస్తోందని తెలిపారు. బటన్ నొక్కి హామీలు అమలు చేసిన జగన్ కు ప్రజలు 11 సీట్లే ఎందుకు ఇచ్చారో తెలియదా? అని సోము వీర్రాజు ఎద్దేవా చేశారు. తెలంగాణ, ఢిల్లీలో ప్రజల తీర్పులు గమనించాలని.. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు, దిగజారుడు ఆరోపణలు సరికాదు అని హితవు పలికారు.

## జగన్ చాలా బాధపడుతున్నారు: అనిత



అమరావతి: వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్ విషయంలో ఆ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర హోం మంత్రి అనిత తప్పుబట్టారు. ముఖ్యమంత్రిని తిడితే బీపీ పెరిగి దాడి చేశారంటూ అధికారంలో ఉన్నప్పుడు చెప్పిన జగన్... ఇప్పుడు వంశీ అరెస్ట్ పై నీతి కబుర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దళితుడిని వంశీ భయపెట్టి కిడ్నాప్ చేయించారని అనిత చెప్పారు. డీజీపీ కార్యాలయం పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని విమర్శించారు. అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేసి జైలుకు పంపించారని తెలిపారు. ఈ విషయంలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ చాలా బాధపడుతున్నారని అన్నారు. గత ఐదేళ్లు టీడీపీ నేతలపై లెక్కలేనన్ని తప్పుడు కేసులు పెట్టారని... తాము కక్ష తీర్చుకోవాలంటే ఇన్ని నెలల సమయం తీసుకోవాల్సిన అవసరం లేదని అనిత స్పష్టం చేశారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందని చెప్పారు. ఎవిడెన్స్ సేకరించే విషయంలో అలర్ట్ గా ఉండాలని అన్నారు. పోలీసులు న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే... పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇవ్వాలని... అప్పుడే న్యాయం త్వరగా జరుగుతుందని చెప్పారు.

## అన్నదాతలపై చంద్రబాబు పగ పెంచుకున్నారు: కాకాణి



అమరావతి: కూటమి పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రైతులను దళారులు దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందా? అని ప్రశ్నించారు. అన్నదాతలపై ముఖ్యమంత్రి చంద్రబాబు పగ పెంచుకున్నారని అన్నారు. గతంలో 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు 54 ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని దుయ్యబట్టారు.జగన్ తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలను చంద్రబాబు నిర్వీర్యం చేశారని విమర్శించారు. జగన్ కు పేరు వస్తుందనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మాటల్లో తప్ప చేతల్లో లేదని అన్నారు. మిర్చికి ధరలు లేక రైతులు నష్టపోతున్నారని కాకాణి ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 6 వేల కోట్ల మేర మిర్చి రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని... రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చెయ్యకపోవడం వల్ల... రైతులు అప్పులు తెచ్చుకుని వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. రాబడి తగ్గడంతో రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు.

## ఏపీని వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోమ్ .. కేసులపై మంత్రి సత్యకుమార్ ఆరా

అమరావతి: ఇటీవల మహారాష్ట్రను వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) నెమ్మదిగా దక్షిణాదికి వ్యాపిస్తోంది. మహారాష్ట్రలో ఈ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తుండగా, తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జీజీహెచ్‌లో వెలుగులోకి వచ్చాయి. జీబీఎస్ వ్యాధితో బాధపడుతున్న ఐదుగురు బాధితులకు గుంటూరులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పర్యటనలో ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గుంటూరు జిజిహెచ్‌ను శుక్రవారం ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ



బాబు సందర్శించారు. గుంటూరు జీజీహెచ్‌లో గులియన్ బాలీ సిండ్రోం (జీబీఎస్) కేసులతో పాటు రాష్ట్రంలో ఉన్న తాజా పరిస్థితిని మంత్రికి కృష్ణబాబు వివరించారు. రాష్ట్రంలోని పలు జీజీహెచ్‌ల లో ఇప్పటి వరకు 17 మంది జీబీఎస్ బాధితులు చికిత్స పొందుతున్నారని కృష్ణబాబు తెలిపారు. అన్ని జీజీహెచ్‌లలో ఇమ్యూనోగ్లోబిన్ ఇంజక్షన్లు సరిపడా అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అదనంగా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజక్షన్లు అవసరమైతే వెంటనే కొనుగోలు చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబును ఆదేశించారు. జీబీఎస్ బాధితులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తి చేశారు. జీజీహెచ్‌లలో పూర్తిస్థాయి చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. గుంటూరు జీజీహెచ్‌లో ఐదుగురు జీబీఎస్ పేషెంట్లు చికిత్స పొందుతుండగా, రెండు రోజుల క్రితం ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారని మంత్రికి కృష్ణబాబు వివరించారు. కోనసీమ, గుంటూరు జిల్లాలు, గిద్దలూరు, నరసారావుపేట ప్రాంతాల నుండి గుంటూరు జీజీహెచ్‌లో జీబీఎస్ బాధితులు చేరి చికిత్స పొందుతున్నారు. ఇమ్యూనోగ్లోబిన్ ఇంజక్షన్లు తీసుకోకుండానే 80 శాతం మంది జీబీఎస్ బాధితులు రికవర్ అయ్యారని కృష్ణబాబు పేర్కొన్నారు. 10 నుంచి 15 శాతం జీబీఎస్ బాధితులకు మాత్రమే చికిత్స అవసరమయిందని, ఐసీయూల్లో చికిత్స అందిస్తూ ఇమ్యూనోగ్లోబిన్ ఇంజక్షన్లు ఇచ్చారని తెలిపారు.

## అప్పులతో వ్యవసాయరైతు మృతి

రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధిలోనిగార్లపాడు గ్రామానికి చెందిన పఠాన్ ఖాదర్ బాషా, వయసు 50 సంవత్సరాలు అను అతను వ్యవసాయం చేసుకుంటూ గార్లపాడు గ్రామంలో జీవిస్తున్నట్లు, ఈ మధ్యకాలంలో ఖాదర్ బాషా వ్యవసాయ నిమిత్తం పెట్టుబడుల కోసం మరియు వ్యవసాయ సాగు నిమిత్తం అప్పులు ఎక్కువగా చేసినట్లు, పంట సరిగా పండక పోయేసరికి అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది చనిపోవాలనే ఉద్దేశంతో ది. 14.02.2025 తేదీన ఉదయం సమయంలో గార్లపాడు లోని తనకు ఉన్న పొగాకు పొలం వద్ద పురుగుల మందు తాగినట్లు అంతటా పురుగు మందు తాగిన విషయాన్ని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేయగా తన కుటుంబ సభ్యులు అతనిని వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రికి వెళ్లేసరికి మృతి చెందినట్లు మృతుని కుమారుడు అయిన సులేమాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకుమాను ఎస్ఐ ఏక్నాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

# జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల ముగింపు సందర్భంగా వ్యాస రచన పోటీలు...

## విజేతలకు సర్టికేట్స్ తో పాటు మెమెంటోలు...



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను జిల్లా కలెక్టర్ శ్రీ జె. వెంకట మురళి అభినందించారు. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు రవాణా శాఖ వారు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టికేట్స్ తో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. యుక్త వయస్సులో నిబంధనలను తెలియచెయ్యడం వలన అవి వారి మెదడుపై బలంగా ప్రభావం చూపుతాయని భవిష్యత్తులో వారు ప్రమాదాల భారిన పడకుండా కాపాడటంతో పాటుగా వారు మిగిలిన వారిని కూడా చైతన్య వంతులను చెయ్యగలుగుతారన్నారు. పిల్లలకు అర్హత కలిగిన వయస్సు వచ్చి డ్రైవింగ్ లైసెన్స్ పొందేవరకు వాహనాలు నడువుటకు అనుమతిని ఇవ్వవద్దని తల్లితండ్రులను ఈ సందర్భంగా ఆయన కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి మాట్లాడుతూ తాము నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో పి.శ్రీవల్లి(8 వ తరగతి) మొదటి బహుమతి, జె.షణ్ముఖ ప్రియ(9 వ తరగతి) రెండవ బహుమతి, టి. సన్నిధి(6 వ తరగతి) మూడవ బహుమతి మరియు ఎన్. మాధురి(7 వ తరగతి),పి.వర్షిక(5 వ తరగతి) లు కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి. అంకమ్మరావు, రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు జి.హేమలత మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# వేలు అని చెప్పి లక్షల్లో కొట్టేశారు... మహిళల రుణాల్లో ఆర్పీల చేతివాటం



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : స్వయం సహాయక గ్రూపుల నిర్వహణ లో అవినీతి పాగా వేసింది. గ్రూపులో పర్యవేక్షకులు అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. రిసోర్స్ పర్సన్ లో డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధికి రుణాలు ఇప్పించేందుకు పర్సంటేజీలు దండుకుంటున్నారని మహిళలు వాపోతున్నారు. శనివారం పట్టణంలోని దగ్గు మల్లెవారి పాలెం కు చెందిన మేరీ ప్రసన్న కుమారి అనే మహిళ మున్సిపల్ కమిషనర్ జి రఘునాధ రెడ్డికి ఫిర్యాదు చేశారు. జ్యోతి మహిళా పొదుపు సంఘం అనే గ్రూపును ఏర్పాటు చేసి 18 మంది సభ్యులను చేర్చారని అందులోని సభ్యులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు అని చెప్పి రూ 500 తగ్గించి ఆర్పి తీసుకున్నది అని తెలిపినది. గ్రూపు లీడర్ కరీమా, ఆర్పీ రజియా ఇద్దరు కలిసి గ్రూప్ సభ్యులను మోసం చేశారు అని తెలిపింది. ఆమెకు రూ 10,000 లోను కట్టడం అయిపోయిందని మరల క్రొత్తలోను కోసం దరఖాస్తు చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్ళగా బ్యాంక్ అధికారులు ఆమెకు షాక్ ఇచ్చారు అని తెలిపింది. నీ పేరు మీద 1,90,000 బాకీ ఉన్నదని అవి కట్టమంటున్నారు అని తెలిపారు. సదర విషయాని గమనించిన మహిళ వారిద్దరిపై కమిషనర్ కు ఫిర్యాదు చేసినది. శారీరకముగా తను వికలాంగురాలు అని వారి చేత బ్యాంకు రుణం జమ చేసినట్లయితే తదుపరి వేరే గ్రూపులో తాను చేరటానికి అవకాశం కల్పించాలని కోరుకుంటుంది.

# ఊర్దూభాష ఉద్దండ కవి గాలిబ్...



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : ఊర్దూ భాష పూర్తిగా భారత దేశంలోనే రూపొందిన భాష అని, ఈ భాషను ప్రపంచవ్యాప్తంగా ప్రజ్వలింప చేసిన కవి గాలిబ్ అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన మహాకవి గాలిబ్ 156 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. గాలిబ్ రచించిన దీవానా ఏ గాలిబ్ అనే కావ్యాన్ని తెలుగు మహాకవి దాశరధి గారు గాలిబ్ గీతాలు అనే పేరుతో తెలుగులో అనువదించారని తెలియజేశారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ గాలిబ్ ప్రణయ విరహ కవిగా ప్రసిద్ధి చెందారన్నారు. వారి సాహిత్యంలో నాటి సామాజిక స్థితిగతులు మానవతావాదం సామ్యవాద ధోరణులు కూడా కనిపిస్తాయిని అన్నారు. ప్రముఖ నటులు మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ గాలిబ్ సాహిత్యం ప్రపంచంలోని అనేక భాషలలో అనువదింపబడి ప్రపంచ స్థాయి సాహితీవేత్తల ప్రశంసలు పొందిందన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ గాలిబ్ ఒక్క గజల్ ప్రక్రియలోనే కాక కసీదా, నజం, రుబాయి వంటి ఉర్దూ సాహిత్యప్రక్రియ ల్లో కూడా చాలా గొప్ప సృజన చేశారని తెలియజేశారు. సాహితీ భారతి సభ్యులు డి శామ్యూల్ మాట్లాడుతూ గాలిబ్ లేఖలు కూడా ఉర్దూ సాహితీ జగత్తులో గొప్ప సాహిత్యంగా మన్ననలు పొందినవని కొనియాడారు. ఈ సభలో మర్రి మల్యాద్రి రావు ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను డ్రై మోడ్‌లో చేపట్టాలి:కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను 3 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల సర్వేను పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్లలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను డ్రై మోడ్ లో చేపట్టాలని అధికారులకు సూచించారు. సర్వే జాబితాలో ఉన్న డూప్లికేట్ పేర్లనువేరుచేసిన జాబితాలనుఎంపీడీఓ లకు ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలు సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వే చేపట్టడానికి సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం వార్డు సచివాలయం ఇంచార్జ్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానం సామాజిక బాధ్యత



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : అవయవ దానం ద్వారా మృత్యువును జయించవచ్చు ప్రకృతి సూత్రాన్ని అంది పుచ్చుకొని మానవులు అవయవ దానం చేసి మరణించిన తర్వాత కూడా జీవించాలని అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి పిలుపునిచ్చారు. శనివారం పోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆయన డాక్టర్ వైఎస్ కృష్ణమూర్తి స్మా రక ఉపన్యాసం చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సభకు ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు అధ్యక్షత వహిం చా రు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ ఎస్ఎస్వీ మాట్లాడుతూ దేహదానం వైద్యరంగంలో పరిశోధన లకు ఊతమి స్తుంది, నూతన ఆవిష్కరణలకు దారితీ స్తుందని అన్నారు. ఎందరో అభాగ్యులు అవయవదానం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు కనుక అవయవదానం మన సామాజిక బాధ్యత అని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్లు జి కె మూర్తి మాట్లాడుతూ డాక్టర్ కృష్ణమూర్తి విద్య, వైద్య రంగాల్లో బాపట్లకు విశేషమైన సేవలందిం చారన్నారు. బాపట్ల ను విద్యా కేంద్రంగా తీర్చిదించడానికి పటిష్టమైన పునాదులు వేశారని చెప్పారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ అవయవదాతల సంఘం బాపట్ల జిల్లా శాఖను ప్రారంభిస్తున్నట్లు సభలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమణ యశస్వి ప్రకటించారు. ఈ శాఖ ఎడహాక్ కమిటీని కూడ ప్రకటించారు. అధ్యక్షులుగా బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ కే సిద్ధార్థ, కార్యదర్శిగా ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, సభ్యులుగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీహరి రావు, విశ్రాంత అధ్యపకులు గోరంట్ల శాంతారామ్, మానం అప్పారావు, మానవత డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు, గురజాల శ్రీనివాసరావు తులసి చంద్రశేఖర్, పువ్వాడ బసంత్ కుమార్ వ్యవహరిస్తారు అని తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు కె సిద్ధార్థ, గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాతా సేవా కుమార్, పి ఎస్ కే విద్యాసంస్థల చైర్మన్ పెరలి సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

# ఎల్ ఏ స్థాయిలో ఉన్న పనులను అవార్డు స్థాయికి తీసుకురావాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి. ఎర్రం చిన్నపోల్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శనివారం అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు 100% పనులు పూర్తి అయినందున 1వ డివిజన్ ప్రధాన కార్యాలయమును ఒంగోలు నుండి బాపట్లకు తరలించుటకు ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన కొరిసపాడు రిజర్వాయర్ పనులను మ్యాప్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీహరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొరిశపాడు రిజర్వాయర్ లో మిగిలిన పనులను పూర్తి చేయుటకు కావలసిన భూమిని సేకరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. భూమిని ప్రస్తుతం మార్కెట్ విలువ మేరకు లెక్క కట్టి నిధుల కొరకు ప్రతిపాదన తయారు చేయాలన్నారు. ఎల్ ఏ స్థాయిలో ఉన్న పనులను అవార్డు స్థాయికి తీసుకురావాలన్నారు. పెద్దూరు, తూర్పుపాలెం స్ట్రక్చర్ కు కావలసిన నిధులకు సంబంధి ంచి ప్రతిపాదనలను తయారుచేయాలన్నారు. కొలిశపాడు రిజర్వాయర్ కి సంబంధించి సర్వే వివరాలపై ఆరా తీశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు కావలసిన రికార్డుల విషయంలో కొరిశపాడు తహసిల్దార్లను సహకరించాలని ఆయన ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తి చేయుటకు సంబంధించి ఎల్ ఏ, ఆర్ అండ్ ఆర్, పనులను కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి ని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, చీరాల వాటర్ రిసోర్స్ డిప్యూటీ ఇంజనీర్ సుజాత,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు స్వాధీనం



రాయల్ జర్నలిజం (కుప్పం) ఫిబ్రవరి 15 : కుప్పం పట్టణంలోని కొత్తపేట ఎన్టీఆర్ కాలనీ, ఫిషర్ కాలనీలో శనివారం అర్బన్ సీఐ శంకరయ్య పర్యవేక్షణ లో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. వాహన రికార్డులు లేని పది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శంకరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం ప్రాంతంలో అనుమానితులు సంచరిస్తే కుప్పం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతి మనుగడకు పెను ప్రమాదం: కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్ రాయుడుతోట తోటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టణాల్లో, పల్లెల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు సంస్థలలో, రైల్వే స్టేషన్ ల్లో, ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచిం చారన్నారు. ప్రతిరోజు గృహాలలో పరిశ్రమల్లో హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాల ను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. మున్సిపాలిటీల్లో, పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించ డానికి మూడు రకాల డస్ట్ బిన్లనుగృహాలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మనం మనుగడకు పెను ప్రమాదంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు. 32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పీ. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి



రాయల్ జర్నలిజం ( కుప్పం) ఫిబ్రవరి 15 జేఈఈ మెయిన్స్ లో జాహ్నవి అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కమతమూరు గ్రామానికి చెందిన వీకే బాలసుబ్రమణ్యం కుమార్తె జాహ్నవి కుప్పం పబ్లిక్ స్కూల్ నందు ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించింది. జేఈఈ మెయిన్స్ లో 82% ఉత్తీర్ణత సాధించడంతో బిసిఎన్ విద్యా సంస్థల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, ప్రధానోపాధ్యాయులు దమయంతి, ఉపాధ్యాయులు విద్యార్థిని జాహ్నవిని శనివారం అభినందించారు.

# అనేక మందికి ప్రాణదానం, విద్యాదానం చేసిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ దే: ఏలూరి



రాయల్ జర్నలిజం(పర్చూరు) పిబ్రవరి 15 : సమాజసేవ, శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బందికి అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ఆశయా లకు ప్రతిరూపం ట్రస్ట్ అని కొనియాడారు.ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వుని, ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ట్రస్ట్ అన్నారు. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమై, 28 ఏళ్ల ప్రస్థానంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నిరంతరం అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి, యువనేత లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, బసవతారకం హాస్పిటల్ చైర్మన్ , ఎమ్మెల్యే బాలకృష్ణ అనునిత్యం ప్రజాసేవలో కొనసాగుతున్నారన్నారు. ఆపన్నులకు చేయూతనిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆ నిర్వచనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగు ప్రజలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సులను ఎన్టీఆర్ ట్రస్ట్ గెలుచుకుందన్నారు. అనేకమందికి ప్రాణదానం విద్యాదానం చేసిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ దేనన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందుగా భరోసా ఇచ్చేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్లపై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులో నింపాయన్నారు.



# తాగునీటికి నిధులు కేటాయింపు



రాయల్ జర్నలిజం (కుప్పం )ఫిబ్రవరి 15 : కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యలు, వివిధ జడ్పీ పనుల గురించి చర్చించారు. రామకుప్ప%శీ% మండలంలో తాగినీటి సమస్య పరిష్కారానికి రూ. 30 లక్షలు జడ్పీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి నితిన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మార్వో

రాయల్ జర్నలిజం (కాకుమాను) స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం గ్రామీణ ప్రాంతాల్లో, స్థానిక మండల కేంద్రాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత నా వంతుగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మండల తహసిల్దార్ బి వెంకటస్వామి కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సేవకులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతుగా పరిసరాల పరిశుభ్రతను కాపాడుకునే విధంగా ప్రయత్నిస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ పై జిల్లా కలెక్టర్ సస్పె సస్పెన్షన్ వేటు

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.వి సురేంద్ర విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో జరుగుతున్న సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వే పై అధికారులను తప్పుదోవ పట్టించి నందుకు ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, BAPATLA

Present : Sri J. Venkata Murali, I.A.S.,

Procs. No. A/59/2025, Date 15-02-2025

Sub:- Establishment – Sri V.V. Surendra, Industrial Promotion officer, Bapatla – Negligence in performing official duties – Suspension – Orders – Issued

Ref:- Complaints received to the Collector & District Magistrate, Bapatla from various MPDOs, Municipal Commissioners and Mandal Special officers during the Video Conference held on 15-02-2025

*** *** ***

During the Video Conference of the Collector & District Magistrate, Bapatla with all the MPDOs, Municipal Commissioners and Mandal Special officers, some of the them have complained that they are getting confused with the wrong / incomplete information being furnished by Sri V.V. Surendra, Industrial Promotion officer, Bapatla regarding MSME Survey. They have also complained that Sri. V.V. Surendra has not communicating the MSME Survey Reports consistently / regularly.

The Collector & District Magistrate, Bapatla enquired with the District Industries officer (i/c), District Industries Centre, Bapatla to instruct to Sri V.V. Surendra, Industrial Promotion officer, Bapatla, to appear before him and it is came to know that the officer i.e., Sri V.V. Surendra, Industrial Promotion officer, Bapatla is not residing at Head Quarters.

Due to dereliction of duties and annoying the District Ranking in MSME Survey, Sri V.V. Surendra, Industrial Promotion officer, Bapatla is hereby kept under suspension with immediate effect, in exercise of the powers conferred by rule (7) of Andhra Pradesh Civil Services (CC&A) Rules, 1991.

Collector & District Magistrate,
Bapatla

To
Sri. V.V. Surendra, Industrial Promotion officer,
Bapatla
(through District Industries officer, DIC, Bapatla)

Copy to the Director of Industries, Mangalagiri with a request to take necessary action
Copy to the District Industries officer, DIC, Bapatla with instructions to serve these copies to the charged officer and communicate the acknowledgement.

# పల్లెనిద్ర కార్యక్రమంలో అనేక అమ్సములపై స్థానికులకు అవగాహన కలిగించిన అడిషనల్ ఎస్పీ టీ.పి విఠలేశ్వర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : ఫిబ్రవరి 14న శుక్రవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. బాపట్ల పట్టణంలోని మున్నావారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో “పల్లెనిద్ర” కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. పల్లె నిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తోపాటు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి గర్భాలయం నిర్మాణమునకై వర్క్ అగ్రిమెంట్ తో పాటు అడ్వాన్స్ అందించిన వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 15 : బాపట్ల పట్టణం లోని “శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామి” వారి ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా గర్భాలయం నిర్మాణమునకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా విజయవాడ దుర్గ గుడి శివాలయం, వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం మరియు ఇతర ప్రముఖ దేవాలయాలు నిర్మాణం చేసిన నటరాజన్ గణేశన్ కి వర్క్ అగ్రిమెంట్ మరియు అడ్వాన్స్ రూ.12,00116/- ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# విశాఖపట్నంలో మెట్రో రైలు.. ఈ రూట్‌లో మూడు కారిడార్లు, మొత్తం ఎన్ని స్టేషన్‌లంటే!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తోంది. ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ మెట్రోకు ప్రాథమికంగా 99.75 ఎకరాలు అవసరమని అంచనా వేశారు. నగరంలో మెట్రో మొదటి దశ ప్రాజెక్టు 46.75 కి.మీ. నిర్మించనున్నారు. తొలి దశలో స్టీల్‌ప్లాంట్-కొమ్మాది, గురుద్వారా-పాత పోస్టాఫీస్, తాటిచెట్లపాలెం-చినవాల్తేరు మార్గాల్లో కారిడార్లు నిర్మిస్తారు. మొత్తం 42 స్టేషన్లు ఏర్పాటుచేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టుపై ఫుల్ ఫోకస్ పెట్టింది. విజయవాడలో మెట్రో కోసం భూసేకరణ కోసం కసరత్తు చేస్తున్నారు. విశాఖపట్నంలో కూడా డబుల్ డెక్కర్ తరహాలో ప్రభుత్వం భూసేకరణకు అడుగులు వేస్తోంది. విశాఖపట్నం మెట్రో రైలు మొదటి దశలో మూడు కారిడార్లలోని 46.23 కిలోమీటర్లలో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం 99.75 ఎకరాల భూమి అవసరమని మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతిపాదించి కలెక్టరేట్‌కు వివరాలను పంపించారు.మొదటి దశ ప్రాజెక్టులో భాగంగా స్టీల్‌ప్లాంట్-కొమ్మాది (34.40 కిమీ.. 29 స్టేషన్లు), తాటిచెట్లపాలెం-చినవాల్తేరు ( 6.75 కిమీ.. 7 స్టేషన్లు), గురుద్వారా-పాత పోస్టాఫీసు (5.08 కిమీ.. ఆరు స్టేషన్లు) మార్గాల్లో మెట్రో రైలు పట్టాలెక్కనుంది. ఈ మార్గాల్లో ఎక్కడ భూమి అవసరమో విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సమాచారం వచ్చింది. దీంతో భూములను గుర్తించేందుకు సర్వే చేయనున్నారు. ఈ భూసేకరణ కోసం డిప్యూటీ కలెక్టరు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్లతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. త్వరలోనే ఈ బృందం సర్వే ప్రారంభించనున్నారు.విశాఖపట్నం మెట్రో రైలు కోసం మొత్తం



భూసేకరణలో ప్రభుత్వ భూమి ఉండేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మెట్రో స్టేషన్లు నిర్మించే ప్రాంతంలో మాత్రం ప్రైవేట్ స్థలం అవసరం.. అక్కడ ప్రైవేట్ స్థలాన్ని సేకరించనున్నారు. విశాఖ రూరల్, గాజువాక, మహారాణిపేట, సీతమ్మధార మండలాల పరిధిలో 42 మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.. ఈ మండలాల పరిధిలో ప్రైవేటు స్థలం అవసరమవుతుంది అంటున్నారు. మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి వచ్చిన వివరాల మేరకు భూమిని సేకరిస్తామంటున్నారు అధికారులు.ఇదిలా ఉంటే తొలి దశలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 47.75 ఎకరాలు, పోర్టుకు చెందిన 36 ఎకరాలు, రైల్వే భూమి నాలుగు ఎకరాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి మూడు ఎకరాలు, ప్రైవేటు భూమి తొమ్మిది ఎకరాలు భూమి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తం మీద విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ముందడుగు పడింది.

# ఏపీలో ట్రాన్స్‌జెండర్లకు శుభవార్త.. వారి కోసం ప్రత్యేకంగా, ఉత్తర్వులు వచ్చేశాయి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసింది. ఈ మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణ, సంక్షేమం కోసం రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకు మారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, వయోవృద్ధుల శాఖా మంత్రి ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ బోర్డుకు చైర్మన్‌గా ఉంటారు. మహిళాశిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, సభ్య కార్యదర్శి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా.. మరో 11 శాఖల ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. అలాగే 'రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్‌లు ప్రతినిధులుగా, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్‌గా ఈ బోర్డును నియమించింది. మరో నలుగురు అధికారులు నామినేట్ సభ్యులుగా ఈ సంక్షేమ బోర్డులో ఉంటారు'అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్‌జెండర్ల బోర్డు సంక్షేమానికి సంబంధించి రూపొందించాల్సిన విధానాలు, కార్యక్రమాలు, ఇతర ప్రాజెక్టులపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన వివిధ పాలసీల అమలు తీరును పర్యవేక్షించనుంది. అలాగే ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించనుంది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ట్రాన్స్‌జెండర్లకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాదు ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేకంగా రేషన్ కార్డులు ఇవ్వాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. వీరకి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. పింఛన్‌తో పాటుగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారు. అలాగే నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి పొందేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని ట్రాన్స్‌జెండర్ల కోసం ఉపాధి హామీ పథకం కార్డులు అందజేస్తున్నారు. తాజాగా వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేశారు.

బర్డ్‌ఫ్లూ వైరస్‌పై సందేహాలు.. కాల్‌సెంటర్ ఏర్పాటు

రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వైరస్‌కు సంబంధించి ప్రజలు, కోళ్ల పెంపకందారుల సందేహాలను నివృత్తి చేయడానికి విజయవాడలో కాల్‌సెంటర్ ఏర్పాటు చేశారు. సందేహాలున్నవారు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య 0866 2472543, 94911 68699 నంబర్లలో సంప్రదించాలని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ టి.దామోదర్‌నాయుడు సూచించారు.

# తిరుమలకు నడిచి వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక.. ఈ జాగ్రత్తలు తీసుకోండి

అమరావతి : తిరుమల నడక మార్గంలో వెళ్లే భక్తులకు ముఖ్యమైన గమనిక.. కొద్దిరోజులుగా తిరుమల, తిరుపతి పరిధిలో చిరుతల సంచారం ఆందోళన కలిగిస్తోంది.. ఈ మేరకు టీటీడీ అధికారులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. అటవీశాఖ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. మెట్ల మార్గంలో నడిచివెళ్లే భక్తులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులకు ముఖ్యమైన గమనిక.. రెండు రోజుల క్రితం అలిపిరి-తిరుమల నడక మార్గంలోని ఏడో మైలు దగ్గర చిరుత సంచారంతో టీటీడీ విజిలెన్స్ విభాగం, టీటీడీ అటవీశాఖ అలర్ట్ అయ్యింది. భక్తుల రక్షణ కోసం రెండు విభాగాలు పటిష్ఠ చర్యలు చేపట్టాయి. ఇటీవల చిరుత సంచారంతో.. ముందస్తు జాగ్రత్తగా ఏడో మైలు నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సిబ్బంది నాలుగు టీమ్‌లుగా సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు విధుల్లో ఉంటున్నారు.తిరుమలకు అలిపిరి నడక మార్గంలో వెళ్లే వందమంది వరకు భక్తుల గుంపు వెంట నలుగురు సిబ్బంది రక్షణగా వెళుతున్నారు. భక్తులు కొంతదూరం వచ్చి మరో టీమ్ వారికి రక్షణ బాధ్యతలు అప్పగిస్తారు.. అలిపిరి నడక దారిలోని నరసింహస్వామి ఆలయం వరకు రక్షణగా ఉంటున్నారు. అలాగే అలిపిరి నడకమార్గంలో సీసీ కెమెరాలు, కెమెరా ట్రాప్‌లలో జంతువులను గుర్తిస్..తే వెంటనే అటవీ సిబ్బంది అక్కడకు చేరుకుని వాటిని అటవీ ప్రాంతంలోకి పంపే పనిలో ఉన్నారు సిబ్బంది. చిరుత సంచారంతో అలర్ట్ అయ్యామని.. భక్తుల రక్షణగా భద్రతా ఏర్పాట్లు చేపట్టామంటున్నారు అధికారులు. టీటీడీ అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో నిరంతరాయంగా గస్తీ నిర్వహిస్తున్నామని.. సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతోంది అన్నారు.అలిపిరి నుంచి తిరుమలకు నడక మార్గంలో వెళ్లే భక్తుల్ని గుంపులుగా పంపిస్తున్నారు. ఆ మార్గంలో భక్తుల్ని ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అనుమతిస్తున్నారు. ఆ



తర్వాత భక్తుల్ని గ్రూపులు, గ్రూపులుగా పంపిస్తున్నారు. ఒక్కో గ్రూపులో 70 నుంచి 100 మంది ఉండేలా విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. అలాగే మధ్యాహ్నం నుంచి 12 సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులను అనుమతించడం లేదు. రాత్రి 9.30 గంటల తరువాత అలిపిరి నడక మార్గాన్ని మూసివేస్తున్నారు అధికారులు. చిరుత సంచారంతో కీలక నిర్ణయం తీసుకున్నారు.

# కొడుకును ముక్కలుగా నరికి చంపిన తల్లి.. పాపం భరించలేక, కారణం తెలిస్తే



అమరావతి : ప్రకాశం జిల్లా కంభంలో దారుణం జరిగింది.. కుమారుడ్ని తల్లి దారుణంగా హత్య చేసింది. ముక్కలుగా నరికి గోతాల్లో కుక్కి చెరువు దగ్గర పడేసిన ఘటన కలకలం రేపింది. కన్న కొడుకును చంపడానికి కారణాల ఏంటని ఆరా తీస్తే.. ప్రాథమికంగా కొంత సమాచారం తెలిసింది. మద్యానికి బానిసైన యువకుడు కొంతకాలంగా తల్లితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు.. ఆ వేధింపులు భరించలేక ఈ నిర్ణయం తీసుకుంది తల్లి.అమ్మ ప్రేమను మాటల్లో వర్ణించలేం.. నవ మాసాలు మోసి జన్మినిచ్చిన పిల్లల్ని అపురూపంగా చూసుకుంటుంది. పిల్లలకు చిన్న దెబ్బ తగిలితే తల్లి ప్రాణం విలవిల్లాడుతుంది.. అలాంటి కన్న బిడ్డను తల్లి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. కారణం ఏంటని ఆరా తీస్తే.. అసలు విషయం తెలిసింది. చెట్టంత కొడుకు వృద్ధాప్యంలో అండగా ఉంటాడని తల్లి ఆశలు పెట్టుకుంది.. కానీ కొడుకు మాత్రం దారి తప్పాడు. తాగుడుకు బానిసగా మారి.. చెడు అలవాట్లతో దారి తప్పాడు. మంచి మాటలతో ఎన్నోసార్లు నచ్చజెప్పింది సరే మారలేదు.. అయినా కొడుకు తీరు మారలేదు. మానసిక క్షోభను అనుభవించలేక తల్లి కఠిన నిర్ణయం తీసుకుంది.. కొడుకును దారుణంగా హత్యం చేసింది. ప్రకాశం జిల్లాలో జరిగిన ఈ హత్య సంచలనంగా మారింది.ప్రాథమిక సమాచారం ప్రకారం.. కంభం పట్టణంలోని మేదరవీధిలో కడం లక్ష్మి అలియాస్ సాలమ్మకు నివాసం ఉంటున్నారు.. ఆమెకు నలుగురు కుమారులు. భర్త చనిపోయినా గేదెల్ని మేపుకుంటూ కొడుకుల్ని పెంచి పెద్ద చేసింది. ఇద్దరు కుమారులకు వివాహాలు అయ్యాయి.. మూడో కొడుకు శ్యాంబాబుతో పాటూ మరో కొడుక్కు పెళ్లి కాలేదు. మూడో కొడుకు శ్యాంబాబు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.. అతడు మద్యం, చెడు అలవాట్లకు బానిసగా మారాడు. అక్కడితో ఆగకుండా జల్సాల కోసం చోరీలు చేశాడు.. దొంగతనాలకు వెళ్లి స్థానికులకు దొరికిపోయి దెబ్బలు తిన్నాడు.చెడు అలవాట్లు, మద్యానికి బానిసగా మారిన శ్యాంబాబు బంధువుల మహిళతో అసభ్యంగా ప్రవర్తించడంతో మందలించి వదిలేశారు. ఆ తర్వాత కర్నూలు జిల్లాలో చోరీకి వెళ్లి దొరికిపోగా స్థానికులు చితకబాదారు. తల్లి లక్ష్మి, కుటుంసభ్యులు కర్నూలు వెళ్లి స్థానికులకు నచ్చజెప్పి శ్యాంబాబును ఇంటికి తీసుకొచ్చారు. కొద్దిరోజులుగా మద్యం మత్తులో తల్లితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు.. కొడుకు వేధింపులు భరించలేక తల్లి కఠిన నిర్ణయం తీసుకుంది. కుమారుడిని హత్య చేయాలని ప్లాన్ చేసింది.లక్ష్మి గురువారం కొందరి సాయంతో శ్యాంబాబును ఇంట్లోనే హత్య చేసింది. ఇంటి పక్కన ఉన్న గోడలతో ఉన్న నిర్మాణం మధ్యకు మృతదేహాన్ని తీసుకెళ్లి ఐదు ముక్కలుగా చేసి.. మూడు గోతాల్లో వాటిని ఉంచి దూరంగా తీసుకెళ్లి పడేయాలని భావించింది. కానీ కుదరకపోవడంతో మృతదేహం భాగాలను సిమెంట్ గోతాల్లో వేసి ఇంటికి సమీపంలో ఉన్న కంభం చెరువు నక్కలగండి కాలువ సమీపంలోని ముళ్ల చెట్లలో పడేసింది. ఆమె ఈ హత్యకు కొందరి సాయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్థానికులు కొందరు శుక్రవారం ఉదయం మృతదేహం భాగాలను గుర్తించి వీర్వోకు సమాచారం ఇవ్వగా.. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్లూస్ టీమ్ సాయంతో మృతదేహం భాగాలను బయటకు తీశారు. అయితే లక్ష్మి ఇంటికి తాళం వేసి పారిపోయినట్లు చెబుతున్నారు. ఈ ఘటపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో టీచర్లకు తీపికబురు.. త్వరలోనే అసెంబ్లీ ముందుకు, ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి :ఏపీ ప్రభుత్వం టీచర్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. బదిలీలతో పాటుగా పలు కీలక అంశాలపై చర్చించారు. త్వరలోనే సీనియారిటీ జాబితాను ప్రాథమికంగా విడుదల చేయాలని నిర్ణయించారు.. అభ్యంతరాలు స్వీకరణ తర్వాత ఫైనల్‌గా జాబితాను విడుదల చేస్తారు. అంతేకాదు బదిలీలకు సంబంధించిన ముసాయిదాను అసెంబ్లీ ముందుకు తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల అంశంపై ఫోకస్ పెట్టింది. ఏపీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో చర్చ జరిగింది. 'ఉపాధ్యాయులు ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తికాకుండా అభ్యర్థన బదిలీలు, పరస్పర బదిలీ కింద పాఠశాలలు మారినా.. వారిని పాత స్కూల్‌లో ఉన్నట్లే పరిగణించాలి' అని నిర్ణయించారు. పాత స్కూల్‌లో నుంచి సర్వీసు లెక్కించి ఎనిమిదేళ్లు పూర్తయ్యాక తప్పనిసరిగా బదిలీ చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సర్వీసు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తవుతున్నందున త్వరలో సీనియారిటీ జాబితాను ప్రాథమికంగా విడుదల చేయనున్నారు.దీనిపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత తుది సీనియారిటీ జాబితా విడుదల చేయనుంది పాఠశాల విద్యాశాఖ. ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న ఉపాధ్యాయుల బదిలీల చట్టంపై మరోసారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించిన తర్వాత అసెంబ్లీకి ముసాయిదాను తీసుకురావాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో పీఈటీ, పీడీలు పాఠశాల స్పోర్ట్స్ కాకుండా మరే ఇతర కార్యక్రమాల నిర్వహణకు డిప్యుటేషన్లపై వెళ్లడానికి వీలు లేకుండా ఆదేశాలు జారీ చేయనున్నారు. వీరు స్కూళ్లలోనే విధులు నిర్వహించేలా మార్గదర్శకాలు జారీ చేస్తారు. పాఠశాల విద్యాశాఖ హైస్కూల్ ప్లస్‌లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే వాటిని కొనసాగించాలని భావిస్తోంది. అలాగే మరో పది రోజుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న వాటిని ఏం చేయాలనే




అంశంపై నిర్ణయం తీసుకుంటారు. మొత్తం మీద పాఠశాల విద్యాశాఖ టీచర్ల బదిలీలపై ఫోకస్ పెట్టింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి నెలలో మూడో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడో శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు ఈ సమావేశాలు నిర్వహిస్తారని.. ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. గతంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం రోజు మొత్తం ఉండడంతో స్కూల్ నిర్వహణకు ఇబ్బందులు వచ్చాయి. ఈ క్రమంలో అటు స్కూల్, ఇటు సమావేశానికి ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం నుంచి సగం రోజు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే '1, 2 తరగతులు.. 3, 4, 5 తరగతుల ఉపాధ్యాయులకు వేర్వేరుగా రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేయాలని.. సెకండరీ స్థాయిలో ఏడు రకాల సబ్జెక్టుల టీచర్లను వర్గీకరించాలి' అని పాఠశాల విద్యాశాఖ సూచించింది. ఇవాళ (ఫిబ్రవరి 15న) స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఉండటంతో.. ఇవాళ నిర్వహించే పదో తరగతి ప్రీఫైనల్ గణిత పరీక్షను ఉదయం 8:45 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు నిర్వహిం చాలని కూడా పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పాకిస్తాన్ గగనతలం మీదుగా ప్రధాని మోదీ విమానం.. ఎలాంటి భద్రత ఉంటుందో తెలుసా?

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్ అధికారిక పర్యటన సందర్భంగా ఆఫ్ఘన్ గగనతలం మూసివేయడంతో ఆయన విమానం ఎయిర్ ఇండియా వన్ పాకిస్తాన్ గగనతలం గుండా ప్రయాణించాల్సి వచ్చింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త సంబంధాలు నెలకొన్న తరుణంలో పాకిస్తాన్ గగనతనం ప్రయాణం చర్చనీయాంశంగా మారింది.

46 నిమిషాల పాటు ప్రయాణం:ఈ సమయంలో మోదీ ప్రయాణించే విమానం 46 నిమిషాలు పాకిస్తాన్ గగనతలంలో ఉంది. పాకిస్తాన్ గగనతలం నుండి విమానం బయటకు వెళ్లాలంటే మోదీకి ఎలాంటి భద్రతను కల్పించాల్సి ఉంటుంది? పాక్ మనకు బద్ధశత్రువు కాబట్టి అంత తేలికగా భారత్ విమానాలను పోనిస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది.



ప్రధాని మోదీ గగనతల భద్రతకు ఎవరు బాధ్యత వహించారు?

ఉన్నత స్థాయి నాయకుల అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో భద్రత కఠినమైన ప్రోటోకాల్‌ను అనుసరిస్తుంది. ఒక దేశాధినేత మరొక దేశం మీదుగా ప్రయాణించినప్పుడల్లా, విమాన భద్రత విషయంలో సమన్వయంతో ఉంటుంది. ప్రధాని మోదీ విషయంలో కూడా అలాంటి భద్రత ఉంటుంది. ఆ విమానం ప్రయాణిస్తున్న సమయంలో భారత, పాకిస్తాన్ భద్రతా సంస్థలు రెండూ అప్రమత్తంగా ఉన్నాయి.భారత వైమానిక దళం యుద్ధ విమానాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రధానమంత్రి భద్రతకు బాధ్యత వహించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ , రియల్ టైమ్ పర్యవేక్షణను నిర్ధారించింది. రెండు దేశాలకు చెందిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, నిఘా వ్యవస్థలు విమానం ప్రతి కదలికను ట్రాక్ చేశాయి.

ఈ విమానంలో అత్యంత భద్రత:ప్రధాని మోదీ విమానం ఎయిర్ ఇండియా వన్ సాధారణ విమానం కాదు. ఇది అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు, అధునాతన భద్రతా ఫీచర్స్‌తో ఉంటుంది. ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన విమానాలలో ఒకటిగా నిలిచింది. 777 విమానాన్ని భారతదేశంలోని అగ్ర నాయకుల భద్రత కోసం ఉంది. దీనిని ఎయిర్ ఇండియా పైలట్లు కాకుండా భారత వైమానిక దళం నుండి శిక్షణ పొందిన పైలట్లు నడుపుతున్నారు. ఇది వైమానిక ముప్పులను ఎదుర్కోగలదు. అలాగే అవసరమైతే రక్షణాత్మక క్షిపణులను కూడా ప్రయోగించే సామర్థ్యం ఈ విమానానికి ఉంటుంది.ప్రధాని మోదీ విమానం షేక్‌పురా, హాఫీజాబాద్, చక్వాల్ , కోహట్ మీదుగా ప్రయాణించిందని నివేదికలు సూచిస్తున్నాయి. పాకిస్తాన్ గగనతలంలో దాదాపు 46 నిమిషాలు గడిపారు. బెదిరింపులు ఉన్నప్పటికీ, అత్యంత అధునాతన భద్రతాతో చర్యలు చేపట్టారు అధికారులు.లాజిస్టికల్ కారణాల వల్ల పాకిస్తాన్ మీదుగా విమానం తప్పనిసరి అయినప్పటికీ, అది అమలులో ఉన్న సున్నితమైన దౌత్య ప్రోటోకాల్‌లను కూడా హైలైట్ చేసింది. ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, పాకిస్తాన్ అంతర్జాతీయ విమానయాన నియమాలను పాటించింది. అలాగే గగనతలం నుంచి సురక్షితంగా వెళ్లేందుకు అనుమతించింది పాక్. వీఐపీ ప్రయాణ భద్రత విషయంలో దేశాల మధ్య ప్రవర్తనా నియమావళిని పాటించింది.

## ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్.. ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు..! అందులో ఎక్కితే ఉంటుంది..



న్యూఢిల్లీ : భారతదేశంలో ప్రతిరోజూ వేలాది రైళ్లు పట్టాలపై నడుస్తాయి. ఆ రైలు ఛార్జీ ఆయా కోచ్‌ను బట్టి వసూలు చేయబడుతుంది. కొన్ని ఛార్జీలు వందలలో, మరికొన్ని వేలలో ఉంటాయి. కానీ, ఈరోజు మనం మాట్లాడుకోబోయే రైలు ఛార్జీ లక్షల్లో ఉంటుంది. అంత డబ్బుతో మీరు ఒక ఫ్లాట్ లేదా లగ్జరీ కారు కొనుక్కోవచ్చు. కానీ, ఇంత భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారంటే.. ఈ రైలులో ఏదో ప్రత్యేకత ఉండాలి. అవును మీ డౌట్ నిజమే.. ఈ రైలులో మీరు రాజులు, మహారాజుల అనుభూతిని పొందుతారు. ఇది భారతదేశంలోని అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ప్రయాణ సమయంలో ప్రయాణీకులకు అందించే విలాసవంతమైన సౌకర్యాలు అంతలా ఉంటాయి. కాబట్టి.. ప్రజలు కూడా ఖర్చు ఎక్కువైనా సరే.. సంతోషంగా లక్షల్లో చార్జీలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.భారతదేశంలోని ఈ రైలు ఛార్జీలు ఫైవ్ స్టార్ హోటళ్ల ఛార్జీలతో పోటీపడతాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన రైలు పేరు 'మహారాజా ఎక్స్‌ప్రెస్' పేరుతో ఉంది. దాని అద్దె వేలల్లో కాదు, లక్షల రూపాయల్లో ఉంటుంది. రైలులో విలాసవంతమైన ప్రయాణం మీకు మహా రాజులా అనుభూతిని కలిగిస్తుంది.రైలు ప్రయాణంలో ప్రజలకు విలాసవంతమైన అనుభూతిని అందించడానికి 2010 సంవత్సరంలో మహారాజా ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబడింది. ఈ రైలులో 23 కోచ్‌లు ఉన్నాయి. కానీ, 88 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించగలరు. దీన్ని బట్టి రైలులో ప్రయాణీకుల సౌకర్యం, శ్రేయస్సుపై ఎంత శ్రద్ధ చూపబడుతుందో మీరు ఊహించవచ్చు. రైలును ఒక రాజభవనంలా అలంకరించారు. రాజ శైలి కుర్చీలు, టేబుళ్లు, పడకలు, ఆహారం, కావాల్సిన అన్ని రకాల డ్రింక్స్ కోసం ఏర్పాట్లు ఉన్నాయిఎహారాజా ఎక్స్‌ప్రెస్ రైల్లంటే.. పట్టాలపై నడుస్తున్న రాయల్ హోటల్‌లా ఉంటుంది. దీనిలో ఆన్‌బోర్డ్ రెస్టారెంట్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, లాంజ్ బార్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో వాజు టీవీ, అంతర్జాతీయ కాలింగ్, ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ లాకర్, అల్మారా, వేడి, చల్లటి నీటితో కూడిన ప్రైవేట్ బాత్రూమ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్‌లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు.ఈ రైలులో ప్రెసిడెన్షియల్ సూట్, డీలక్స్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, సూట్ వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో లైవ్ టీవీ, ఎయిర్ కండిషనర్లు, బయటి దృశ్యాన్ని ఆస్వాదించడానికి పెద్ద కిటికీలు ఉన్నాయి.ఈ రైలు ఎనిమిది రోజుల్లో తాజ్ మహల్, ఖజురాహో దేవాలయాలు, రణతంబోర్, వారణాసిలోని స్నాన ఘాట్‌లతో సహా దేశంలోని అనేక ముఖ్యమైన ప్రదేశాలకు మిమ్మల్ని తీసుకెళుతుంది. ప్రస్తుతం ఈ రైలు దేశంలోని నాలుగు వేర్వేరు మార్గాల్లో నడుస్తుంది. మీకు నచ్చిన మార్గాన్ని మీరు ఎంచుకోవచ్చు. ఈ రైలును x=జుజ నిర్వహిస్తుంది.సహజంగానే, రాజులు, మహారాజుల వంటి సౌకర్యాలు కల్పిస్తే అద్దె కూడా ఎక్కువగా ఉంటుంది. రైలు రూట్, క్యాబిన్ తరగతిపై ఛార్జీ ఆధారపడి ఉంటుంది. ఢిల్లీ-ఆగ్రా-రణతంబోర్-జైపూర్ ఢిల్లీ మార్గంలో మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు అత్యంత చౌకైన టికెట్ డబుల్ ఆక్యుపెన్సీ డీలక్స్ క్యాబిన్, దీనికి మీరు రూ. 4,13,210 చెల్లించాలి. ఇది కాకుండా, జూనియర్ సూట్ కోసం రూ. 4,39,400, సూట్ కోసం రూ. 6,74,310, ప్రెసిడెన్షియల్ సూట్ కోసం రూ. 11,44,980 చెల్లించాలి.అదేవిధంగా, ఢిల్లీ-జైపూర్-రణతంబోర్-ఫతేపూర్ సిక్రీ-ఆగ్రా-ఖజురహో-వారణాసి-ఢిల్లీ మార్గంలో, డీలక్స్ క్యాబిన్ ఛార్జీ రూ. 6,54,880, జూనియర్ సూట్ ఛార్జీ రూ. 8,39,930, సూట్ ఛార్జీ రూ. 12,24,410, ప్రెసిడెన్షియల్ సూట్ ఛార్జీ రూ. 21,03,210 వరకు ఉంది. వివిధ మార్గాల్లో ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. ఈ రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి, మీరు మహారాజా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## అయ్యో దేవుడా.. కుంభమేళాకు వెళ్తుండగా అర్ధరాత్రి ఊహించని ప్రమాదం.. కారులో ఉన్నవారంతా..

అమరావతి : ఉత్తర ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. ఈ ప్రమాదంలో పది మంది మృతి చెందారు. బోలెరో వాహనం బస్సును ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. మీర్జాపూర్ - ప్రయోగరాజ్ హైవేపై మహా కుంభమేళాకు భక్తులతో వెళ్తున్న బొలెరో కారు.. ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందగా.. మరో 19 మందికి తీవ్రగాయాలయ్యాయి. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే కుంభమేళకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

మేజా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఒక బొలెరో వాహనం ఛత్తీస్‌గఢ్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళుతోంది. బస్సు మహా కుంభమేళా నుంచి వారణాసికి తిరిగి వెళుతోంది. సరిగ్గా అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మీర్జాపూర్ - ప్రయోగరాజ్ హైవేపై మేజా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని మను కే పురా గ్రామం సమీపంలో కారు ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టిందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వివేక్ చంద్ర యాదవ్ తెలిపారు. ఈ ప్రమాదంలో వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి..ఈ ప్రమాదం తర్వాత, సంఘటనా స్థలంలో అరుపులు, కేకలు మిన్నంటాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను, క్షతగాత్రులను బయటకు తీసేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మృతులు ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాకు చెందిన వారని పోలీసులు తెలిపారు.ఈ




ప్రమాదంలో బస్సులో ఉన్న 19 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. వారిని చికిత్స కోసం రామ్‌నగర్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న భక్తులు మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా నివాసితులు. వారు మహా కుంభమేళా నుండి వారణాసికి వెళ్తున్నారు.. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మరో 4 రోజుల్లో ఈసీఈ రాజీవ్ కుమార్ గుడ్‌బై..! కొత్త చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎవరో?




న్యూఢిల్లీ : నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నియమించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ వచ్చే వారం ప్రారంభంలో సమావేశం కానుంది. ఈ ప్యానెల్‌లో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నామినేట్ చేసిన కేంద్ర క్యాబినెట్ మంత్రి కూడా ఉన్నారు. ప్రస్తుతం 25వ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీ కాలం ఫిబ్రవరి 18తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆదివారం లేదా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సీఈసీని ఖరారు చేయనుంది. ఈ సమావేశంలో కమిటీ ఒకరి పేరును సిఫార్సు చేయనుంది. ఆ సిఫార్సు ఆధారంగా కమిటీ అధ్యక్షుడు తదుపరి ఈసీఈ ని నియమిస్తారు.

**కొత్త ఎన్నికల కమిషనర్ ఎవరు?**

ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తర్వాత.. జ్ఞానేష్ కుమార్ అత్యంత సీనియర్ ఎన్నికల కమిషనర్. ఆయన పదవీకాలం జనవరి 26, 2029 వరకు ఉంది. అదే సీనియార్టీతో సుఖ్‌బీర్ సింగ్ సంధు అనే మరొక ఎన్నికల కమిషనర్ కూడా ఉన్నారు. గతంలో సీనియర్టీని బట్టి సీనియర్ ఎన్నికల కమిషనర్‌ను సీఈసీగా నియమించే ఆచారం ఉండేది. కానీ 2023లో ఈసీఈ ,ఈసీ ల నియామకాలకు సంబంధించి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలెక్షన్ కమిటీ ఐదుగురు కార్యదర్శి స్థాయి అధికారుల పేర్లను ప్యానెల్ పరిశీలన కోసం షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానితోపాటు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ కొత్త సీఈసీ పేరును ఖరారు చేస్తారన్నమాట. సీఈసీ హోదాలో రాజీవ్ కుమార్ చివరగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రపతి ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే జరిగాయి.కొత్త ఎన్నికల సంఘాన్ని నియమించడానికి కూడా అదే పద్ధతిని అనుసరిస్తారు. ఈసీఈ , ఇతర ఈసీ లు భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయికి సమానమైన పదవిని కలిగి ఉన్న వ్యక్తులను నియమిస్తారు. ఇక కొత్త చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నేతృత్వంలో ఈ ఏడాది చివరన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అస్సాం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. కాగా రాజీవ్ కుమార్ 2022 మే నెలలో సీఈసీగా ఎంపికైన సంగతి తెలిసిందే.

## అమరావతికి కొత్త బ్రాండ్ అంబాసిడర్ - చంద్రబాబు 'మెగా' డెసిషన్..!

అమరావతి :ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతిని ప్రమోట్ చేసేలా కొత్తగా బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని డిసైడ్ అయింది. ఈ మేరకు నామినేషన్ ప్రాతిపదికన నియమించేలా కస రత్తు కొనసాగుతోంది. నియామక మార్గదర్శకాలను ఖరారు చేసింది. అంతర్జాతీయ స్థాయి నగరంగా అమరా వతిని ప్రమోట్ చేసేలా బ్రాండ్ అంబాసిడర్లు పనిచేయాలని ప్రభుత్వం పేర్కొంది. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ బ్రాండ్ అంబాసిడర్ ఎంపిక విషయంలో 'మెగా' నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**చంద్రబాబు కసరత్తు** : రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్ పై చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. అమరావతిని మరింత ప్రమోట్ చేసేలా బ్రాండ్ అంబాసిడర్లను నియమించేందుకు కసరత్తు మొదలైంది. అందులో భాగం గా నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించుకోవాలని సర్కార్ భావిస్తోంది. సీఎంఓ లేదా ముఖ్యమంత్రి నామినేట్ చేసిన వారినే ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అంతర్జాతీయ స్థాయి నగరంగా అమరావతిని ప్రమోట్ చేసేలా బ్రాండ్ అంబాసిడర్లు పనిచేయాలని సర్కార్ ఉత్తర్వుల్లో పేర్కొంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ అనుమతి తీసుకుని బ్రాండ్ అంబాసిడర్లను సీఆర్డీఏ ఎంపిక చేయనుంది.



**ముగ్గురు పేర్ల పరిశీలన** : బ్రాండ్ అంబాసిడర్లుగా ముందుగా ఒక ఏడాది కాలానికి వారి సేవలు వినియోగించుకోవాలని ప్రాథమికంగా నిర్ణయించింది. వారి పనితీరు ఆధారంగా ఆ తర్వాత పొడిగించాలని నిర్ణయించారు. విజన్ అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయ డంతో పాటు పెట్టుబడులు తీసుకువచ్చేలా వీరు పనిచేయాలని పేర్కొంది. దీని కోసం బ్రాండ్ అంబాసిడర్లు ఎక్కడికక్కడ సదస్సులు, సమావేశాలు నిర్వహించడంతోపాటు అంతర్జాతీయ వేదికలపై కాన్ఫరెన్సులు, వర్క్ షాపుల్లో పాల్గొనాలని వివరించింది. తద్వారా భాగస్వాముల ను, పెట్టుబడి దారులను కూడా ఆకర్షించాలని సర్కార్ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏపీ ఆర్థిక వృద్ధిలో అమరావతి ప్రాజెక్టు, స్మార్ట్ సిటీగా రాజధాని కోసం దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించేలా బ్రాండ్ అంబాసిడర్లు చూడాలని ప్రభుత్వం పేర్కొంది.

**రాజధాని బ్రాండ్ ప్రమోషన్** : అమరావతిని అంతర్జాతీయస్థాయి వేదికలకు తీసుకెళ్లడంతోపాటు ప్రజల్లో విస్తృత చర్చ జరిగేలా సామాజిక మాధ్యమాలను వినియోగించు కోవాలని ప్రభుత్వం కోరింది. స్వచ్ఛ అమరావతి కోసం పౌర కార్యకలాపాలు, చెట్లు నాటడం లాంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించింది. అయితే, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా మెగాస్టార్ చిరంజీవితో పాటుగా ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ పేరు పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. చిరంజీవి అంగీకరిస్తే ఆయనతో పాటుగా మరో ఇద్దరు ప్రముఖుల పేర్ల పైన కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దరఖాస్తుల పరిశీలన.. చర్చల తరువాత వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారికం గా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ల పైన ప్రకటన చేయనున్నారు.

# Inside Charlapalli Railway Terminal




The newly developed Charlapalli Railway Terminal in Hyderabad is set to redefine rail travel with modern infrastructure and world-class amenities. Inaugurated on January 6, the terminal was redeveloped at a cost of ?430 crore to decongest the city's main railway stations-Secunderabad, Nampally, and Kacheguda-and provide seamless travel for nearly 50,000 passengers daily.Prime Minister Narendra Modi officially inaugurated the terminal, which is already operational as a halting point for 25 pairs of trains, facilitating the movement of 50 trains per day. Equipped with lifts, escalators, nine platforms, and extensive parking spaces, Charlapalli is designed to accommodate the city's growing rail traffic for the next 50 years.Given the heavy congestion at Hyderabad's existing railway stations, Charlapalli is expected to become a new originating station for multiple long-distance trains. The terminal will cater to high-traffic routes such as Delhi, Chennai, Kolkata, and Visakhapatnam, ensuring faster and more efficient travel.To enhance efficiency, 19 tracks have been provided, ensuring smooth train operations. Several prominent trains, including Gorakhpur-Secunderabad Express, MGR Chennai Central-Hyderabad Express, and Shalimar-Hyderabad East Coast Express, are now operating from Charlapalli. Additionally, trains like Guntur-Secunderabad Golconda Express and Secunderabad-Sirpur Kagaznagar Express will have halts at the new terminal.Although the grand inauguration took place on January 6, access to cover the station in its entirety was initially restricted. However, Oneindia Telugu has now obtained exclusive permission to capture and showcase stunning images of Charlapalli's world-class railway terminal.With its world-class amenities and modern infrastructure, the Charlapalli Railway Terminal is a major step forward in Hyderabad's railway development. It helps ease congestion at other stations while ensuring a more efficient and well-connected rail network to serve the city's growing population and rising travel needs.

# The Power of F-35 Fighter Jets: Cost, Features & Impact on India's Defence

During a meeting with Prime Minister Narendra Modi, former US President Donald Trump announced on Thursday that the United States would significantly increase its military sales to India, amounting to billions of dollars. He also revealed that his administration was laying the groundwork to supply India with F-35 stealth fighter jets.The Power of F-35 Fighter Jets Cost Features amp amp Impact on India s Defence"Starting this year, we will be increasing military sales to India by many billions of dollars. We are also paving the way to ultimately provide India with the F-35, Stealth fighters," Trump stated.



Variants of the F-35 Fighter Jet

Developed by Lockheed Martin for the United States and its allies, the F-35 Lightning II is regarded as one of the most advanced and versatile fighter jets in the world. These jets combine advanced stealth technology, exceptional situational awareness, and networked combat capabilities. They can operate undetected even at supersonic speeds.

Here's a breakdown of their costs:

F-35A (Standard version): $80 million

F-35B (Short takeoff/vertical landing): $115 million

F-35C (Carrier-based variant): $110 million

Additionally, operating an F-35 is expensive, with each flight hour costing approximately $36,000.

Key Features of the F-35 Fighter Jet

Designed and manufactured by Lockheed Martin, the F-35 is considered one of the stealthiest fighter jets in operation today. It is powered by a single F135 engine that generates 40,000 pounds of thrust, enabling it to reach speeds of Mach 1.6 (1,200 mph).One of its standout features is its advanced cockpit design, which eliminates traditional gauges and screens, replacing them with large touchscreens and a helmet-mounted display system. This system provides pilots with real-time data and allows them to see directly through the aircraft, thanks to the Distributed Aperture System (DAS), which utilizes six strategically placed infrared cameras.The F-35 boasts a weapons payload capacity of 6,000 kg to 8,100 kg, enabling it to carry heavy weaponry without compromising its stealth capabilities.

# Bhagwant Mann Slams Centre As Second Plane Of Immigrants Set To Land In Amritsar



As the second plane carrying illegal Indian immigrants set to arrive in Amritsar on Saturday, Punjab Chief Minister Chief Minister Bhagwant Mann has questioned why the flight is landing in Punjab and not Delhi.

He has accused the Centre of trying to tarnish Punjab's image. "The BJP-led Centre always discriminates against Punjab. It does not let go of any chance of defaming Punjab," PTI quoted Mann as stating.The first flight, which landed in Amritsar on February 5, had 119 immigrants out of which 67 are from Punjab, 33 from Haryana, 8 from Gujarat, 3 from Uttar Pradesh, 2 each from Goa, Maharashtra, and Rajasthan, and one each from Himachal Pradesh and Jammu and Kashmir.As reports of the second flight landing in Amritsar surfaced, Mann accused the Centre trying to defame "Punjab and Punjabis." He had earlier claimed that 33 people each from Haryana and Gujarat were on the first flight."Now the second plane (carrying illegal Indian immigrants) is coming. It will also land at Amritsar airport tomorrow. Why? What is the criterion for choosing Amritsar? The Centre and Ministry of External Affairs should tell me. Why do you choose Amritsar? You choose to defame Punjab and Punjabis," the CM added, stating that deportation is a national problem.He then slammed the media for not carrying interviews with illegal immigrants from Gujarat after the first flight landed in the country, last week. "Did you see any interviews of the deportees from Gujarat on national television? Only the interviews of Punjab's youths were shown. Even tomorrow, you (media) will go there to take their interview. We strongly object to the plane being made to land in Amritsar," he added."Punjab meets the nation's food needs, we are the food bowl of India, we (Punjabis) gave the maximum sacrifices during the country's freedom movement. Bhagat Singh was sure that India would become Independent, but he was concerned about whose hands the country would go into after gaining freedom," he added.

# India Not Neutral: PM Modi On Russia-Ukraine War At White House

Prime Minister Narendra Modi on Thursday said that India is not neutral in the Russia-Ukraine war. He reiterated his message in the presence of US President Donald Trump in the White House.When asked if India can play a role in ending the Russia-Ukraine war, PM Modi says, "As far as the Russia-Ukraine conflict is concerned, I am very happy that President Trump has taken initiatives to restore peace and had telephone calls with President Putin and President Zelenskyy. The world had this thinking that somehow, it is a neutral country in this whole process but this is not true. India has a side and it is of peace."India Not Neutral PM Modi On Russia-Ukraine War At White House PM Modi said that India's stand on the issue has been talking about the importance of dialogue and diplomacy in achieving a peaceful solution. He stated, "When I met President Putin, in the presence of media, I had told that this is



not the era of war and I have firm conviction that problems cannot be solved on the battlefield. The two sides will have to come to the negotiating table. We support every effort done to bring peace, we support all We appreciate all the efforts taken by Trump"PM Modi stated that even today that his conviction is that the solutions to war cannot be found on the battlefield, "and ultimately, we have to be at the table." India believes that the solution to the war can be found only when the issue is discussed in a forum where both countries (Russia and Ukraine) will be present. The efforts made by President Trump - I support, and welcome it. I hope he succeeds as soon as possible," he added.In a social media post, Trump stated he and Putin had "agreed to have our respective teams start negotiations immediately, and we will begin by calling President Zelenskiy, of Ukraine, to inform him of the conversation, something which I will be doing right now."Also, Trump and Zelenskiy had spoken by phone for about an hour, the latter's office said in a statement. However, Prime Minister Modi has been firm on his decision that this is "not an era of war but of dialogue and diplomacy"Russian invasion of Ukraine began in February 2024 and has caused hundreds of thousands of military casualties and tens of thousands of Ukrainian civilian casualties.

# India Slashes Bourbon Whiskey Tariff from 150% to 100% After Trump's Remarks

India has announced an immediate reduction in its import tariff on Bourbon whiskey, lowering it from 150% to 100%. The move comes after discussions between US President Donald Trump and Indian Prime Minister Narendra Modi at the White House.In 2024, India ranked as the 23rd largest export market for American whiskey, with US whiskey exports to India amounting to $8.8 million last year.The Distilled Spirits Council of the US (Discus) welcomed the tariff cut, calling it a significant step for American distillers.Chris Swonger, president and CEO of Discus, praised Trump's leadership in securing the reduction, stating, "This historic decision opens new opportunities for US distillers to expand exports to the world's largest whiskey market and strengthen American manufacturing jobs."He further noted that India's high tariffs had long restricted US spirits exporters, adding, "We appreciate Presid ent Trump and Prime Minister Modi's collaboration. Let's make American whiskey great in India."Discus, in collaboration with the US Department of Agriculture, has been actively promoting American whiskey in India since 2023, aiming to educate importers and the media about its distinct qualities.Tariffs have been a major



point of contention in the spirits industry since Trump's return to the White House. Before his reinstatement, he had pledged to impose 25% tariffs on imports from Canada and Mexico, affecting spirits such as Canadian whisky, Tequila, and mezcal.Last week, Trump reaffirmed his plans but reversed his decision within 24 hours, postponing the tariffs until March 4.The delay followed negotiations with Mexican President Claudia Sheinbaum, who agreed to deploy troops along the northern border in exchange for US cooperation in limiting the flow of firearms into Mexico. Similarly, discussions with Canadian Prime Minister Justin Trudeau led to an agreement to strengthen border security and combat fentanyl trafficking into the US.

# Kerala Bank Robbery Caught on Camera: Masked Man Steals ?15 Lakh at Knifepoint

In a shocking robbery case, a man armed with a knife threatened staff at a Federal Bank branch in Potta, Chalakudy, and escaped with ?15 lakh on Friday afternoon.The CCTV footage of the incident, which took place around 2:15 pm at the bank located opposite Little Flower Church, has now gone viral.Although the cash counter had ?47 lakh, the suspect managed to grab only three bundles totalling ?15 lakh, according



to a report in Mathrubhumi.The toll plazas and neighbouring districts are put on high alert even as the cops are trying to get leads in the case.As per the reports, the accused was last traced to the Angamaly area, but his current location remains unknown, and the vehicle used in the crime has not been recovered.CCTV footage shows that the man parked his scooter outside the bank. Most staff were on lunch break, leaving only the manager and an attendant inside. After threatening them with a knife, the suspect locked them in the bathroom, broke the cash counter glass using a chair, and quickly stuffed the cash into his backpack before fleeing.Investigators say that the suspect took less than three minutes to execute the robbery. He avoided main roads, opting for smaller routes after the crime. The suspect wore a helmet, mask, and gloves, complicating identification efforts."It should be assumed that the suspect would have visited and observed the bank before planning the task as he was well aware about lunch break timings, number of staff and the time when the bank is not so crowded," The New Indian Express quoted K Saneeshkumar Joseph MLA as saying.

# Prayagraj-MirzapurHighway Accident



...At least 10 devotees who were on the way to attend the Maha Kumbh, were killed in a tragic road accident on the Prayagraj-Mirzapur highway on Friday night."10 died as car carrying devotees from Chhattisgarh to Maha Kumbh collided with a bus. This accident took place on the Prayagraj-Mirzapur highway under PS Meja around midnight on Friday night. The bodies have been taken to Swaroop Rani Medical Hospital for post-mortem. Further process is still going on," ANI quoted DCP Yamunanagar, Vivek Chandra Yadav, in a tweet.Prayagraj-Mirzapur Highway Accident At Least 10 Maha Kumbh Devotees Killed Many InjuredUP CM Yogi Express CondolenceMeanwhile, Uttar Pradesh Chief Minister Yogi Adityanath has taken cognizance of the road accident in Prayagraj district and expressed condolences to the bereaved families, his office said in a statement.He directed the officials to immediately reach the spot and expedite the relief work and also directed the district administration officials to treat the injured properly. He also wished for the speedy recovery of the injured, the statement added.On Thursday, one pilgrim died and five others from Hyderabad were injured in an accident after their car collided with a truck at Balkonda in the Nizamabad district.The deceased was identified as 25-year-old V Sampath Rana, a resident of Kongarakalan. P Ramesh, Chandrashekhar Chary, P Sai Vishal, V Srinivas and Rajinikanth were injured. They are from Uppuguda in Hyderabad.Also, four people died and 10 injured after a Maha Kumbh-bound mini-bus rammed into a tractor-trailer on We dnesday in Fatehpur in Uttar Pradesh. The incident occurred near Buxur turn.The mini-bus was en route to Prayagraj and had 21 passengers. A few of them were on their way to attend the Maha Kumbh Mela.

# What You Value At Home, You Don't Practice Abroad: Jaishankar Slams West's Hypocrisy On Democracy

External Affairs Minister S Jaishankar on Friday took a swipe at the West and stated it treated democracy as a Western characteristic.Speaking during a panel discussion on 'Live to Vote Another Day: Fortifying Democratic Resilience' at the Munich Security Conference, the External Affairs Minister highlighted India's democracy while differing in the view that democracy is in trouble globally. Norway's Prime Minister Jonas Gahr Store, US Senator Elissa Slotkin and Warsaw Mayor Rafal Trzaskowski were also part of the panel.What You Value At Home You Don t Practice Abroad Jaishankar Slams West s Hypocrisy On Democracy On asking about views over Western democracy, he said, "Well before I do that, I appeared to be an optimist in what is relatively a pessimistic panel, if not room. I will begin by sticking up my finger and don't take it badly, it is the index finger. This, the mark you see on my nail, is a mark of a person who has just voted. We just had an election in my state just over. Last year, we had a national election. In Indian elections, roughly two-thirds of the eligible voters vote. At the national elections, the electorate of about 900 milion, about 700 million voted. We count the votes in a single day. ""Nobody disputes the result after it's announced and by the way, from the time we started voting in the modern era, 20 per cent of people more vote today than they did decades ago. So, the first message is that somehow democracy is in trouble globally, worldwide, I am sorry, I have to differ with it. I mean, right now, we are living well. We are voting well. We are optimistic about the direction of our democracy and for us democracy is actually delivered," he added. Jaishankar emphasized that India is a




democratic society that provides nutrition support to 800 million people. He acknowledged that while democracy functions well in some areas, there are places where it may not, but he cautioned against considering this a universal phenomenon. External Affairs Minister Jaishankar stated, "Senator you said that democracy doesn't put food on your table. Actually, in my part of the world, it does because it actually, today becau se we are a democratic society, we give nutrition support, and food to 800 million people and for whom that is a matter of how healthy they are and how full their stomachs are. So, the point I want to make is look different parts of the world are going through different conversations. Please do not assume that this is a kind of universal phenomenon, it is not."He further pointed out, "There are parts where it is working well, maybe there are parts where it's not and the parts which are not, I think people need to have honest conversations about why it is not but I would argue that as to an extent as someone dispassionately viewing it, which was your question, there are some problems, a lot of it is a accumulated problem of the model of globalisation that we have followed for the last 25-30 years. I think a lot of chickens have come home to roost. So, yes there are issues but from our point of view today not all over the world but let's not make that universal."In a post on X, Jaishankar shared, "Sta rted the #MSC2025 with a panel on 'Live to Vote Another Day: Fortifying Democ ratic Resil ience'. Joined PM @jonasgahrstore, @ElissaSlotkin and @trzaskowski_. Highlighted In dia as a dem ocracy that delivers. This differs with the prevailing political pessimism. Spoke my mind on foreign interference. "Jaishankar highlighted that India chose a democratic model after independence because of its inherently consultative and pluralistic society. He remarked that democracy was once perceived as a Western characteristic, but now many nations in the Global South might find India's democratic experience more applicable to their own societies than that of the West.When asked whether Global South nations still aspire to a democratic system, Jaishankar stated, "Look, to an extent, all big countries are unique to an extent. But, we would certainly hope, I mean to the extent, we think of democracy as a universal aspiration, ideally a reality, but at least an aspiration, in large part because India chose a democratic model after independence and it chose a democratic model because we had fundamentally a consultative pluralistic society.Now, there was a time and I would have to say this in all honesty when the West treated democracy as a Western characteristic and was busy... non-democratic forces in the Global South, and it still does. I mean in many cases, I can point to some very recent ones where everything that you say you value at home, you don't practice abroad. So, I do think the rest of the Global South will view the successes, shortcomings and the responses of other countries."










# 21 ఏళ్ల 96 రోజులు.. కోహ్లీ,సచిన్‌కే సాధ్యం కాని రికార్డ్ ఇది



సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ.. ప్రపంచ క్రికెట్ లో ఎన్నో రికార్డులను క్రియేట్ చేసి తమ పేరిట లిఖించుకున్నారు. తమ కన్నా ముందు వచ్చిన దిగ్గజాల రికార్డులను కూడా బ్రేక్ చేసి మేటి క్రికెటర్లుగా ఎదిగారు. ఇంకా చెప్పాలంటే వరల్డ్ క్రికెట్ లో ఈ ఇద్దరు సాధించనివి ఘనతలు చాలా తక్కువగా ఉంటాయనే చెప్పాలి. అయితే తాజాగా ఓ యంగ్ క్రికెటర్.. సచిన్, కోహ్లీ సాధించలేని ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుని క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.

**అతడెవరంటే?**

తాజాగా ఐర్లాండ్ - జింబాబ్వే మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ ఓ అరుదైన రికార్డ్ సాధించాడు. వన్డేల్లో అత్యంత పిన్న వయసులోనే 150కు పైగా స్కోర్ చేసిన క్రికెటర్ గా ఘనత సాధించాడు. 22 ఏళ్ల వయసు పూర్తిగా నిండకముందే (21 ఏళ్ల 96 రోజులు) ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.

**సచిన్, కోహ్లీకే కుదరలేదు..**

దిగ్గజ క్రికెటర్లు అయిన సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఈ ఘనతను ఇంత చిన్న వయసులో సాధించలేకపోయారు. సచిన్ కు 150 ప్లస్ స్కోరు చేయడానికి 26 ఏళ్ల 198 రోజుల వయసు సమయం పట్టగా.. కోహ్లీ 23 ఏళ్ల 134 రోజుల వయసులో ఈ ఘనతను అందుకున్నాడు.

**నాలుగో ఆటగాడిగా రికార్డ్..**

వన్డే క్రికెట్ లో బ్రియాన్ బెన్నెట్ కన్నా చిన్న వయసులోనే 150కు పైగా స్కోర్ చేసిన క్రికెటర్లు కేవలం ముగ్గురే ఉన్నారు. 2010లో ఐర్లాండ్ క్రికెటర్ పాల్ స్టిర్లింగ్ 20 ఏళ్ల 4 రోజుల వయసులో 150 ప్లస్ స్కోర్ చేశాడు. దీంతో అత్యంత చిన్న వయసులోనే ఈ ఘనత సాధించిన ఆటగాడిగా రికార్డుకెక్కాడు. 2009లో బంగ్లాదేశ్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ 20 ఏళ్ల 149 రోజుల వయసులో ఈ రికార్డును అందుకున్నాడు. ఆఫ్ఘానిస్థాన్ క్రికెటర్ ఇబ్రహీం జద్రాన్ 20 ఏళ్ల 353 రోజుల వయసులో ఈ ఘనత సాధించగా.. తాజాగా బ్రియాన్ ఈ రికార్డ్ సాధించిన నాలుగో అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు.

# ఆ ఒక్కటి తప్ప పటిష్టంగా టీమిండియా!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. మూడు వారాల క్రితం టీమిండియా పరిస్థితి అగమ్యగోచరంగా కనిపించింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం టీమిండియా ఘోర పరాజయాలను ఎదుర్కొంది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి వన్డే సిరీస్‌లోనే టీమిండియా ఖంగుతిన్నది. పసికూన శ్రీలంక చేతిలో 0-2తో వన్డే సిరీస్‌ను కోల్పోయింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత శ్రీలంక చేతిలో ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో టీమిండియా ఖంగుతిన్నది.ఆ తర్వాత సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో 3-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై టీమిండియా క్లీన్ స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. 2012-13లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ ఓటమి అనంతరం సొంతగడ్డపై టీమిండియాకు ఓటమన్నదే లేదు. పుష్కరకాలం పాటు సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయించిన టీమిండియా.. న్యూజిలాండ్ చేతిలో మాత్రం అనూహ్యంగా ఖంగుతిన్నది. పటిష్టమైన జట్లను మట్టికరిపించిన టీమిండియా.. కివీస్ చేతిలో మాత్రం ఘోర పరాజయాన్ని చవిచూసింది.అనంతరం ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని విజయంతో ప్రారంభించిన టీమిండియా.. ఆ తర్వాతి నాలుగు టెస్ట్‌ల్లో మూడు మ్యాచ్‌ల్లో ఓడి 3-1తో సిరీస్ కోల్పోయింది. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. డబ్ల్యూటీసీ ప్రారంభమైన తర్వాత వరుసగా రెండు సార్లు ఫైనల్ చేరిన భారత్.. ఈ సారి మాత్రం అర్హత సాధించలేకపోయింది. ముఖ్యంగా ఈ సిరీస్‌ల్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. దాంతో వారిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్ కూడా వచ్చింది.ఈ వరుస పరాజయాలతో టీమిండియాపై అభిమానుల్లో అంచనాలు తగ్గిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో పటిష్టమైన ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టీ20 సిరీస్ ప్రారంభమవ్వగా.. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు అద్భుత ప్రదర్శనతో 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌తోనే మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చి ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్‌ను నిరూపించుకున్నాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు వన్డే సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసింది.జట్టులో స్థానం ప్రశ్నార్థకమైన స్థితిలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. శుభ్‌మన్ గిల్ ఫామ్ అందుకున్నాడు. 16 నెలల తర్వాత వన్డేల్లో రోహిత్ శర్మ సెంచరీ బాదాడు. ఆఖరి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసి కోహ్లీ టచ్‌లోకి వచ్చాడు. కేఎల్ రాహుల్ సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలతో భారత పేస్ విభాగం పటిష్టంగా ఉంది. స్పిన్నర్లు జడేజా, అక్షర్ పటేల్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ రాణించారు.వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తమకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఫామ్‌లోకి రావడం టీమిండియాకు కలిసొచ్చే అంశం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్ వంటి మేటి జట్టుపై వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం టీమిండియా ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందడనంలో సందేహం లేదు.ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు టీమిండియాకు ఉన్న ఏకైక లోటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం. వరల్డ్ క్లాస్ బౌలర్ అయిన బుమ్రా.. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 32 వికెట్లతో సత్తా చాటాడు. జట్టు మొత్తం విఫలమైన వేళ ఒక్కడే సంచలన ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో అతను బౌలింగ్ చేసి ఉంటే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకునేది. అంతలా ప్రభావం చూపాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయంలోనూ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఫైనల్లో ఆశలు లేని స్థితిలో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# ‘బ్రహ్మ ఆనందం’ మూవీ రివ్యూ




**నటీనటులు: బ్రహ్మానందం-రాజా గౌతమ్-వెన్నెల కిషోర్-ప్రియ వడ్లమాని-ఐశ్వర్య హొలక్కల్-సంపత్ రాజ్-రాజీవ్ కనకాల-రఘుబాబు-ప్రభాకర్ తదితరులు**

**సంగీతం: శాండిల్య పిసపాటి**

**ఛాయాగ్రహణం: మితేష్ పర్వతనేని**

**నిర్మాత: రాహుల్ యాదవ్ నక్క**

**రచన-దర్శకత్వం: ఆర్వీఎస్ నిఖిల్**

**ఒకప్పుడు విరామం లేకుండా నటించిన చేసిన లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం.. కొన్నేళ్ల నుంచి సినిమాలు తగ్గించారు. ఇప్పుడాయన మళ్లీ బిజీ అయ్యే ప్రయత్నంలో ఉన్నారు. బ్రహ్మానందం తన కొడుకు రాజా గౌతమ్ తో కలిసి నటించిన సినిమా.. బ్రహ్మ ఆనందం. చక్కటి ప్రోమోలతో ఆకట్టుకున్న ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రోమోల్లో ఉన్న ఆహ్లాదం.. సినిమాలోనూ ఉందా? తెలుసుకుందాం పదండి.**

**కథ:** బ్రహ్మానందం (రాజా గౌతమ్) ఒక థియేటర్ ఆర్టిస్ట్. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన అతను.. ఒంటరిగా బతుకుతుంటాడు. కెరీర్లో అనుకున్నంతగా ఎదగలేకపోతున్న బ్రహ్మానందానికి తాను రాసుకున్న ఓ మంచి ప్లేను ఢిల్లీలో పెద్ద షోలో ప్రదర్శించే అవకాశం వస్తుంది. కానీ అందుకోసం ఆరు లక్షల డబ్బు అవసరమవుతుంది. కానీ ఎక్కడా డబ్బులు పుట్టవు. ఆ స్థితిలో మూర్తి (బ్రహ్మానందం) అనే పెద్దాయన ఓ పది రోజులు తనతో పాటు ఒక ఊరిలో ఉండి తనను బాగా చూసుకుంటే తనకున్న ఆరెకరాల పొలం రాసిస్తానని చెబుతాడు. దీంతో మూర్తి వెంట తన ఊరికి వెళ్తాడు బ్రహ్మానందం. కానీ అక్కడికి వెళ్లాక అతడికి ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. ఆ ఊరిలోనే ఇరుక్కుపోతాడు. ఇదంతా మూర్తి ఆడిన నాటకమని బ్రహ్మానందానికి తెలుస్తుంది. ఇంతకీ మూర్తి ఎవరు.. తన నేపథ్యమేంటి.. తన డ్రామా వెనుక కారణాలేంటి.. చివరికి బ్రహ్మానందం లక్ష్యం నెరవేరిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** వయసు మీద పడ్డ ఓ పెద్దాయన.. తన వయసులోనే ఉన్న పెద్దావిడ. అతనేమో ఒంటరి. ఆమెకు అందరూ ఉన్నా లేనట్లే. అనుకోకుండా వృద్ధాశ్రమంలో కలుస్తుంది ఈ జంట. ఒకరంటే ఒకరికిష్టం. కానీ ఆ వయసులో ఇద్దరూ కలవాలంటే చాలా కష్టం. వీళ్లిద్దరినీ ఓ కుర్రాడు కలిపితే..? ప్రేమలో పడ్డ యువ జంటను కలపడానికి ఓ పెద్ద వయస్కుడు ప్రయత్నించడం రొటీన్. కానీ లేటు వయసులో ఒకరినొకరు ఇష్టపడ్డ వృద్ధ జంటను ఓ కుర్రాడు కలిపేందుకు పోరాడడం భిన్నం. వినడానికే కాదు.. చూడ్డానికి కూడా ఆసక్తికరంగా అనిపించే డిఫరెంట్ పాయింటుతో ‘బ్రహ్మ ఆనందం’లో ఒక మంచి ప్రయత్నంగా నిలవడానికి సరైన పునాదే పడింది. కానీ కేవలం ఓ మంచి పాయింట్ ఎంచుకుంటే సరిపోదు. దాన్ని ప్రభావవంతంగా చెప్పాలి. సరిపడా వినోదం ఉండాలి. ఎమోషన్లు పండాలి. ఐతే దర్శకుడు ఆర్వీఎస్ నిఖిల్ ఈ విషయంలోనే నిరాశ పరిచాడు. కథ బాగున్నా.. సరైన కథనం లేక ‘బ్రహ్మానందం’ ఉడకికీ ఉడకని వంటకంలా తయారైంది.

బ్రహ్మానందం పేరు ఎత్తగానే ప్రేక్షకుల ముఖాల్లో చిరునవ్వులు విరుస్తాయి. ఆయన్నుంచి ప్రధానంగా ఆశించేది కామెడీనే. కానీ ఆయన ఎమోషన్లు పండించాల్సి వస్తే ఎంత గొప్పగా అభినయించగలరో అప్పట్లో ‘బాబాయ్ హోటల్’.. ఈ మధ్య వచ్చిన ‘రంగమార్తాండ’ లాంటి సినిమాలు రుజువుగా నిలుస్తాయి. ‘బ్రహ్మ ఆనందం’లో ఆయన చేసిన మూర్తి పాత్రలోనూ కొంచెం ఫన్ టచ్ ఉన్నప్పటికీ.. ప్రధానంగా ఈ పాత్ర ఎమోషన్లతోనే ఆకట్టుకుంటుంది. లేటు వయసులో ప్రేమలో పడి.. దాన్ని పండించుకోవడానికి తపించే వ్యక్తి పాత్రలో బ్రహ్మీ అద్భుత అభినయం ప్రదర్శించాడు. ‘బ్రహ్మ ఆనందం’ సినిమాను డ్రైవ్ చేసేది ఆయన పాత్రే. తాళ్లూరి రామేశ్వరితో బ్రహ్మీ మెచ్యూర్డ్ లవ్ స్టోరీ చూస్తే ఏ వయసు ప్రేక్షకులకైనా ముచ్చటేస్తుంది. ఐతే ఈ ప్రేమకథను డీల్ చేసినంత బాగా.. మిగతా సినిమాను దర్శకుడు చేయలేకపోయాడు. ముఖ్యంగా రాజా గౌతమ్ క్యారెక్టర్ని అతను ఆసక్తికరంగా మలచలేకపోయాడు. దశా దిశా లేనట్లు ప్రవర్తించే ఆ పాత్ర ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. దాంతో ముడిపడ్డ సన్నివేశాలు చాలా వరకు విసుగు పుట్టిస్తాయి. ఈ పాత్ర ద్వారా అసలేం చెప్పదలుచుకున్నారన్నది అర్థం కాదు. తన స్వార్థం తప్ప ఏమీ పట్టని కుర్రాడు పరివర్తన చెందితే ఎలా ఉంటుందో చూపించాలనుకున్నారు కానీ.. అది తెరపై అంత ప్రభావవంతంగా కనిపించలేదు. థియేటర్ ఆర్టిస్టుగా హీరో జర్నీని చూపించే సన్నివేశాలు కానీ.. అతడి ప్రేమకథ కానీ ఆసక్తికరంగా అనిపించవు. బ్రహ్మానందం పాత్ర ప్రవేశంతోనే కథలో కొంచెం కదలిక వస్తుంది. ఆయనతో పాటు వెన్నెల కిషోర్ కూడా ప్రేక్షకులను కొంత ఎంటర్టైన్ చేయగలిగారు. కథ సిటీ నుంచి పల్లెటూరికి మళ్లాక మొదట్లో కొన్ని సీన్లు బాగానే అనిపిస్తాయి. కానీ రాను రాను అక్కడ కూడా వ్యవహారం గాడి తప్పుతుంది.

బ్రహ్మానందం పాత్ర ఏదో పెద్ద ప్లే నడుపుతున్నట్లు.. నడపబోతున్నట్లు ఇంటర్వెల్ దగ్గర చాలా బిల్డప్ ఇస్తారు కానీ.. ఆ తర్వాత ఆ పాత్రను తేల్చిపడేశారు. బ్రహ్మీ ప్రేమకథ ఆసక్తికరంగా అనిపించినా.. తన ప్రేమను పండించుకోవడానికి ఆ పాత్ర చేసే ప్రయత్నాలు మాత్రం చాలా బోరింగ్ గా అనిపిస్తాయి. ద్వితీయార్థంలో ఏ సన్నివేశం ఎందుకు వస్తుందో తెలియదు. అంతకంతకూ ఇంట్రెస్ట్ తగ్గిపోయేలా నడుస్తుంది కథనం. హీరోలో రియలైజేషన్ వచ్చే సన్నివేశాలు తేలిపోయాయి. హీరో అనే కాదు.. మిగతా పాత్రలు కూడా ఉన్నట్లుండి మారిపోతున్నట్లు చూపించారు. దాని వల్ల ఎమోషన్ క్యారీ అవ్వలేదు. చివర్లో ఒక పావుగంట మాత్రం ‘బ్రహ్మ ఆనందం’ మెరుగ్గా అనిపిస్తుంది. సంపత్ పాత్ర క్లైమాక్స్‌ని కొంచెం నిలబెట్టింది. బ్రహ్మీ సైతం మెప్పించాడు. గౌతమ్ క్యారెక్టర్ మాత్రం ఎక్కడా ప్రేక్షకులకు కనెక్టయ్యేలా సాగలేదు. బ్రహ్మీ-వెన్నెల కిషోర్ కామెడీ.. బ్రహ్మీ-రాజేశ్వరి మధ్య పరిణతితో కూడిన ప్రేమకథ.. చివర్లో కొన్ని ఎమోషనల్ సీన్ల వరకు ‘బ్రహ్మ ఆనందం’ ఓకే అనిపిస్తుంది. కానీ అనాసక్తికర కథనం.. స్లో నరేషన్.. బోరింగ్ సీన్లు చాలా వరకు ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తాయి. ఓవరాల్ గా ఈ చిత్రం మిశ్రమానుభూతినే మిగులుస్తుంది.

**నటీనటులు:** బ్రహ్మానందం చాన్నాళ్ల తర్వాత పూర్తి స్థాయి పాత్రలో కనిపించిన సినిమా ఇది. బ్రహ్మీని మళ్లీ ఇలా చూడడం ఆయన అభిమానులకు ఆనందాన్నిస్తుంది. ఐతే బ్రహ్మీ నుంచి ఫుల్ లెంగ్త్ ఎంటర్టైన్మెంట్ ఆశిస్తే నిరాశ తప్పదు. అక్కడక్కడా కొంత నవ్వించాడు కానీ.. ఒకప్పటి స్థాయిలో అయితే వినోదాన్ని అందించలేదు. కామెడీ కంటే ఎమోషన్ల విషయంలోనే ఆయనే ఎక్కువ ఆకట్టుకున్నాడు. బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ పెర్ఫామెన్స్ బాగుంది. తెరపై బ్రహ్మీకి మనవడు అంటే నమ్మేలా తన లుక్ బాగానే మెయింటైన్ చేశాడు. తన గత చిత్రాలతో పోలిస్తే నటనలో మెరుగుపడ్డాడు. ముఖ్యంగా ప్రి క్లైమాక్సులో తన నటన మెప్పిస్తుంది. తన స్వార్థమే ముఖ్యం అనుకునే పాత్రను కన్విన్సింగ్ గా చేశాడు. గౌతమ్ డైలాగ్ డెలివరీనే అక్కడక్కడా ఇబ్బంది పెడుతుంది. వెన్నెల కిషోర్ కు.. గౌతమ్-బ్రహ్మీలతో సమానంగా స్క్రీన్ టైం దొరికింది. అతను ఉన్నంతలో బాగానే నవ్వించాడు. సినిమాలో అతడి కామెడీనే బిగ్ రిలీఫ్. ప్రియ వడ్లమానిది చిన్న పాత్రే. తన నటన పర్వాలేదు. రాజీవ్ కనకాల.. తాళ్లూరి రామేశ్వరి.. సంపత్.. వీళ్లంతా బాగానే చేశారు.

**సాంకేతిక వర్గం:** ‘బ్రహ్మ ఆనందం’లో సాంకేతిక విభాగాల పనితీరు ఓకే. శాండిల్య పిసపాటి నేపథ్య సంగీతం మెప్పిస్తుంది. మంచి ఫీల్ ఇస్తుంది. సినిమాలోని ఒకట్రెండు పాటలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. మితేష్ పర్వతనేని ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ప్లెజెంట్ గా అనిపిస్తాయి. నిర్మాణ విలువలు సినిమాకు తగ్గట్లుగా బాగానే కుదిరాయి. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ ఆర్వీఎస్ నిఖిల్ ఎంచుకున్న పాయింట్ బాగున్నా బలమైన స్క్రీన్ ప్లే.. ఆసక్తికర నరేషన్ తో మెప్పించలేకపోయాడు. రైటింగ్ చాలా చోట్ల సాధారణంగా అనిపిస్తుంది. కథలో విషయం ఉన్నప్పటికీ.. దాన్ని తెరపై బలంగా చెప్పలేకపోయాడు.



# హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?

పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం.పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు.అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే కాదు సాంకేతిక నిపుణులు కూడా అవకాశాలు రాకుండా చేస్తారని పార్వతి అన్నారు. నటీనటుల ఎంపిక సృజనాత్మక ఎంపిక అయినా కానీ, సరిపోయే పాత్రలకు నటులను తీసుకోవాలని అన్నారు.గత ఇంటర్వ్యూలో ఓసారి పార్వతి తాను పరిశ్రమ నుండి దూరంగా ఉన్నానని ప్రస్తావించింది. అయితే తాను పరిశ్రమను వదిలి వెళ్లిపోలేదని స్పష్టం చేసింది. ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు వెళ్లడం అంత సులభం కాదని - మార్కెట్ డైనమిక్స్ మారుతాయని, నటులు తదనుగుణంగా మారాలని ఆమె వివరించింది. ఇతర పరిశ్రమలలో మంచి అవకాశాలు వస్తే నటించడానికి తాను సిద్ధంగా ఉన్నానని పార్వతి అన్నారు. సిటీ ఆఫ్ గాడ్స్, బెంగళూరు డేస్ చిత్రాల మధ్య నాలుగు సంవత్సరాల గ్యాప్ ఉంది. ఆ సమయంలో రీఎంట్రీ ఇచ్చిందని కూడా అన్నారు. కానీ నేను అలా భావించలేదు! అని పార్వతి తిరువోతు తెలిపారు. టేక్ ఆఫ్, ఎన్ను నింటే మొయిదీన్, ఉయారే, చార్లీ వంటి చిత్రాలు వాణిజ్యపరంగా విజయం సాధించినా కానీ, ఆ తర్వాత కొన్ని మలయాళ చిత్రాలలో మాత్రమే నటించగలిగింది. ఆఫర్లు లేకపోవడం వల్ల నటించలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNE
BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM